## క్లుప్తంగా

### వేంకటేశ్వర ఆలయంలో రుక్మిణి కల్యాణం



నర్సంపేట : శ్రావణ మాసం సందర్భంగా పట్టణంలోని ద్వారకపేట శ్రీవేణుగోపాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు శుక్రవారం రుక్మిణి కల్యాణం నిర్వహించారు. పలువురు మహిళలు వోడి బియ్యం సమర్పించారు. శ్రీలక్ష్మి సుహాసినీ పూజ నేపథ్యంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి వాయినం ఇచ్చారు. ఒకరికొకరు కుంకుమ బొట్టు పెట్టుకున్నారు. మాల మార్పిడితో ఆటాపాట సందడి చేశారు. అర్చకుడు శ్రీధరాచార్యులు భక్తులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.

**సంతోషిమాత ఆలయంలో..**

సర్వాపురం శ్రీసంతోషిమాత ఆలయంలో దేవీ ఉపాసకులు గట్టు నారాయణచార్యులు అమ్మవారికి విశేష పూజలు, వస్త్రాలంకరణ చేశారు. మధ్యాహ్నం శ్రీమాతదేవికి కుంకుమ పూజ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం హారతి, తీర్థప్రసాద వితరణ చేపట్టారు.

### ఘనంగా పోచమ్మ బోనాలు



దుగ్గొండి : మండలంలోని బల్వంతాపురంలో శుక్రవారం ఘనంగా పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. గ్రామస్తులు ఇళ్లలో బోనం తయారు చేసుకుని వేపాకులతో అలంకరించి డప్పుచప్పుళ్ల నడుమ గ్రామ పొలిమేర లోని పోచమ్మ తల్లి ఆలయానికి ర్యాలీగా వెళ్లి మొక్కులు చెల్లించారు. పలువురు కోళ్లు, మేకలు, గొర్రెలు బలి ఇచ్చారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

### వాగులో గల్లంతైన వాహనాల వెలికితీత



ఖానాపురం : మండలంలోని నాజీతండా శివారులోని వాగులో గురువారం రాత్రి గల్లంతైన రెండు ద్విచక్ర వాహనాలను ఎస్సై రఘుపతి సిబ్బందితో శుక్రవారం వెలికితీశారు. వాగులో వాహనాలు కొట్టుకుపోగా ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డ విషయం స్థానికంగా కలకలం రేపింది. ఘటన తెలిసి ఎస్సై, సిబ్బంది శుక్రవారం వాగు వద్దకు చేరుకుని పరిశీలించగా గల్లంతైన వాహనాలు సమీపంలోనే లభ్యమయ్యాయి. వాటిని వాహనదారులైన నీలం సూరయ్య, వినయ్‌కుమార్‌లకు అందజేశారు.

### వాటర్ ప్లాంట్ అందజేత



వర్ధన్నపేట : కాకతీయ స్కూల్ ఏపీఆర్ఎస్ 2005–06 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన బొంతల అనిల్‌కుమార్ ఇటీవల ఒరిస్సాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి జ్ఞాపకార్థం మండలంలోని ఇల్లంద పాఠశాలకు అతడి స్నేహితులు శుక్రవారం రూ.65 వేల విలువైన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ అందజేశారు. విద్యార్థులు శుభ్రమైన నీరు తాగాలన్నారు.

### పేకాటరాయుళ్ల అరెస్ట్

నెక్కొండ : మండలంలోని నాగారంలోని పేకాట స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేసి ఏడుగురిని అరెస్ట్ చేశారు. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. గ్రామంలో పలువురు పేకాడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఖాళీ స్థలంలో భాస్కర్, మహిపాల్, రాజు, యాకయ్య, సుధాకర్, శ్రీనివాస్, రవి పేకాడుతుండగా వారిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.11,920 నగదుతోపాటు 7 సెల్‌ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### పరామర్శ

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని ఎల్లాయగూడెం మాధవనగర్ కాలనీకి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు పుటికల అఖిల్ తండ్రి నర్సయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్‌కుమార్, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య శుక్రవారం పరామర్శించారు. నర్సయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి సదయ్య బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్సయ్య, సాంబయ్య, డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట : జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు



నర్సంపేట : జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ శ్రీనివాస్



వర్ధన్నపేట : వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో..



వర్ధన్నపేట : మున్సిపల్ కార్యాలయంలో..

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నెక్కొండ : జెండా ఎగరేస్తున్న టీపీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి

జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, సంగెం, ఖానాపురం, చెన్నారావుపేట, నల్లబెల్లి, గీసుకొండ, దుగ్గొండి, నెక్కొండ మండలాల్లో స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయాల్లో, స్కూళ్లలో, గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో జాతీయ జెండాలను ఎగురవేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు జెండా వందనం చేసి ప్రసంగించారు.

– సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట : జెండా వందనం చేస్తున్న ఆర్డీఓ



గీసుకొండ : బీజేపీ జిల్లా కార్యాలయంలో..



ఖానాపురం: జెండా వందనం చేస్తున్న ఎస్సై రఘుపతి, సిబ్బంది



నల్లబెల్లి : జెండా వందనం చేస్తున్న ఎస్సై గోవర్ధన్, సిబ్బంది



దుగ్గొండి : జెండా ఎగరేస్తున్న సీఐ సాయిరమణ



పర్వతగిరి : పోలీస్‌స్టేషన్‌లో..



పర్వతగిరి : ఎంపీడీఓ కార్యాలయంలో..



సంగెం : జెండా ఎగరేస్తున్న తహసీల్దార్



గీసుకొండ : తహసీల్దార్ కార్యాలయంలో..



నల్లబెల్లి : జెండా ఎగరేస్తున్న తహసీల్దార్ కృష్ణ



ఖానాపురం : జెండా ఎగరేస్తున్న తహసీల్దార్



నర్సంపేట : ఎల్ఐసీ కార్యాలయంలో..



నెక్కొండ : జెండా ఎగరేస్తున్న తహసీల్దార్



నల్లబెల్లి : గౌరవ వందనం చేస్తున్న ఎంపీడీఓ రవి



సంగెం : జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ



నర్సంపేట : జెండా వందనం చేస్తున్న శ్రీధర్

## యువత రాజకీయాల్లోకి రావాలి



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

● బీజేపీ ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్‌రెడ్డి

దుగ్గొండి : యువత రాజకీయాల్లోకి రావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని గుడ్డేల్గులపల్లికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు చాపర్తి రాజు, కోమాండ్ల రాజు, ఎడ్ల వీరన్న, కుమారస్వామి, ముప్పారపు రాజన్న, తదితరులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీజేపీలో శుక్రవారం చేరగా వారికి రాణాప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో యువతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. యువ నాయకత్వమే లక్ష్యంగా పార్టీ కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. రాష్ట్రంలో పార్టీకి ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. యువత పార్టీలో చేరి సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, నాయకులు చిరంజీవి, మధు, విఘ్నేశ్, నరేశ్, వేణుమాధవ్, ప్రభాకర్, జగదీశ్, శ్రీను, బానోతు రమేశ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు ప్రభుత్వ ప్రాధాన్యం

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్

రాయపర్తి : ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్ తెలిపారు. మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను రాయపర్తి, పెర్కవేడు గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డితో కలిసి హామ్యానాయక్, మైలారంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తీగల సాయిలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హామ్యానాయక్, రవీందర్‌రెడ్డి, సాయిలు మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇతర ఎన్నికల హామీలన్నిటినీ అమలు చేయనుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్, నాయకులు బండి రాజేంద్రప్రసాద్, సుతారి యాదగిరి, బండి కుమార్, అబ్బోజు సేనాపతి, దురిశెట్టి రమేశ్, పరీదుల బాబు, దొనగాని నారాయణ, వేల్పుల యాకయ్య, బాబు, దురిశెట్టి రజినీకాంత్, వెంకటాచారి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డులను అందిస్తున్న సాయిలు, నాయకులు

## యూరియా కోసం రైతుల వెతలు





యూరియా బస్తాల కోసం క్యూలో నిల్చున్న రైతులు

ఖానాపురం : మండల రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం, అధికారులు యూరియా కొరత లేదని ప్రకటిస్తున్నా రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు మండలంలో కనపడుతున్నాయి. గురువారం సాయంత్రం 444 బస్తాల యూరియా రావడంతో అశోక్‌నగర్‌లోని సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు శుక్రవారం ఉదయం నుంచే బారులు తీరారు. పెద్ద సంఖ్యలో చేరుకున్న రైతులు ఆకలి, దప్పికను మరచి క్యూలో నిల్చున్నారు. ఏఈఓ నాగరాణి ఆధ్వర్యంలో పంటల ఆరోగ్య కార్డులు అందజేయడంతో క్యూలో నిల్చుని యూరియా బస్తాలు తీసుకెళ్లారు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల రైతులకు అవసరమైన యూరియా బస్తాల సంఖ్య నిర్ధారించి సకాలంలో తెప్పించి అందించాలని ప్రజలు కోరుతున్నారు.

### జెండా ఎగరేసిన మహిళా రైతు



స్కూల్‌లో జెండా ఎగరేస్తున్న మంగమ్మ

నెక్కొండ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగరేయడం పరిపాటి. కాగా మండలంలోని ఆర్‌డీఎఫ్ హైస్కూల్‌లో మహిళా రైతు జెండా ఎగరేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటారు. స్కూల్ నిర్వాహకుల తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

### అపశ్రుతులు

నెక్కొండ/వర్ధన్నపేట/సంగెం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వల్ప అపశ్రుతులు చోటు చేసుకున్నాయి. నెక్కొండలోని సబ్ పోస్టాఫీస్ ఆవరణలో జెండా ఆవిష్కరించలేదు. 'గేటు తెరవలేదు.. జెండా ఎగరేయలేదు' అంటూ పలువురు అసహనం వ్యక్తం చేశారు. వర్ధన్నపేటలోని ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్‌ల ఆవరణలో పతాకావిష్కరణ చేపట్టకపోవడం విమర్శలకు తావిచ్చింది. అన్ని చోట్ల జెండా పండుగ జరుగుతున్న వేళ జాతీయ బ్యాంకులు కార్యక్రమం నిర్వహించకపోవడంపై చర్చనీయాంశంగా మారింది. ఇవిలా ఉండగా దళిత సామాజికవర్గానికి చెందిన క్రమంలో తనను పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ అవమానించారని సంగెం మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గుండేటి బాబు వాపోయారు. ప్రొటోకాల్‌కు భిన్నంగా మాజీ ఎంపీపీకి తోడుగా మండల పరిషత్ కార్యాలయ అటెండర్‌ను జెండా ఆవిష్కరణకు ఎలా పంపించారని బాబు ప్రశ్నించారు.



నెక్కొండ: పోస్టాఫీస్‌లో బోసిపోయిన జెండా కర్ర

### విద్యార్థులకు క్రీడా దుస్తుల బహూకరణ



నర్సంపేట : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలోని జెడ్పీ సెకండరీ స్కూల్ విద్యార్థులకు ఉపాధ్యాయుడు జగన్‌మోహన్ అతడి సోదరీలు కొడకండ్ల విజయలక్ష్మి, పట్టూరు శ్రీలత సహకారంతో కొనుగోలు చేసిన రూ.30 వేల విలువైన క్రీడా దుస్తులను ఎంఈఓ, హెచ్‌ఎం బైరి సరళ శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, హెచ్‌ఎం సరళ మాట్లాడారు. విద్యార్థులు క్రీడా దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుడు జగన్‌మోహన్, అతడి సోదరీలను అభినందించారు.

### నేడు గోపూజలు

హన్మకొండ కల్చరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వరంగల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా నేడు (శనివారం) గోపూజలు నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు హనుమకొండ బాలసముద్రంలోని కూరగాయల మార్కెట్ ఆవరణలోని శ్రీలక్ష్మిగణపతి దేవాలయం వద్ద కార్యక్రమ ప్రచార బ్యానర్‌ను శుక్రవారం వారు ఆవిష్కరించారు. శ్రీలక్ష్మిగణపతి దేవాలయంలో శనివారం గోపూజ చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టీటీడీ కల్యాణ మండపం మేనేజర్ కనపర్తి రఘువీర్, మార్కెట్ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

● కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు

పర్వతగిరి : మండలంలోని అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు తెలిపారు. మండలంలోని కల్లెడలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు జరగలేదని తెలిపారు. ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు నాయకత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు నాయకులు, కార్యకర్తలు ఎవరినీ డబ్బులు అడిగిన దాఖలాలేవని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు మొరం, ఇసుక తరలింపులో లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు గొడుగు భిక్షపతి, పిన్నింటి సునీల్‌రావు, భాస్కర్, గొర్రె దేవేందర్, మహ్మద్ అలీ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌రావు

### క్షీరాభిషేకం



దుగ్గొండి : క్షీరాభిషేకం చేస్తున్న చైర్మన్



వర్ధన్నపేట : పాలాభిషేకం చేస్తున్న చైర్మన్



పర్వతగిరి : క్షీరాభిషేకం చేస్తున్న పాలకవర్గం

వర్ధన్నపేట/దుగ్గొండి/పర్వతగిరి : రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో వర్ధన్నపేట, దుగ్గొండి, పర్వతగిరి మండలాల్లోని సొసైటీల ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నాగరాజు, దొంతి మాధవరెడ్డి చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్లు కొడగాని రాజేశ్, బట్టు పైడి, మనోజ్ గౌడ్, గొర్రె దేవేందర్ మాట్లాడారు. రానున్న ఆర్నెల్లపాటు రైతులకు మేలు చేసేలా పాలన సాగిస్తామని చెప్పారు. కార్యక్రమాల్లో సీఈఓ భిక్షపతి, వైస్ చైర్మన్ సందెల నవీన్, డైరెక్టర్లు చల్ల పైడి, భూతం సాంబయ్య, శేఖర్, మధూకర్‌రెడ్డి, పల్లె శ్రీను, మానుపాటి సారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంగీత నృత్యోత్సవం



సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

ఖిలా వరంగల్ : వరంగల్ స్టేషన్ రోడ్డులోని రాధాకృష్ణ గార్డెన్‌లో బజ్జూరి ఆర్గనైజేషన్, కృష్ణ సొసైటీ అధ్యక్షుడు బజ్జూరి పూర్ణచందర్, కాకతీయ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి సాహిత్య, సంగీత, నృత్యోత్సవ వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా కేయూ ప్రొఫెసర్ వి.తిరుపతియ్య హాజరై బజ్జూరి పూర్ణచందర్, సాంస్కృతిక నృత్య కళాకారులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి సాహిత్య, సంగీత నృత్యాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాకారులు నృత్యాలను ప్రదర్శించారు. శ్రీకృష్ణ జన్మ వృత్తాంతాన్ని కళ్లకు కట్టినట్లు కళాకారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944